
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 5 జూలై 2024 | పేజీలు 8


లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌పై చర్యలకు నాటి కలెక్టర్ హరీష్ ఆదేశాలు..ఫైల్ కాపి


ADDITIONAL COLLECTOR (LOCAL BODIES) PESHI 20 NOV 2021 MEDCHAL-MALKAJGIRI DIST.

GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From:
Dr.S. Harish, I.A.S.,
Collector & District Magistrate,
Medchal – Malkajgiri District.

To:
The Municipal Commissioner,
Dundigal Municipality,
Medchal-Malkajgiri District

Lr.No. A1/2256/2021, Dated: 18.11.2021

Sir,

Sub: DISTRICT ADMINISTRATION – LOCAL BODIES - Medchal-Malkajgiri District – Illegal permissions & constructions in FTL/Buffer Zone of Katwa Cheruvu of Mallampet village, Dundigal Mandal - Instructions issued to take action against illegal encroachments and also to file criminal cases against the wrong doers - Regarding.

Ref : Report of the District Panchayat Officer, Medchal-Malkajgiri District, Lr.No. 2784/2021-B2 (Pts), dated: 16.11.2021.

***

Attention is drawn to the reference cited, wherein it has been reported that the EE (I & CADD), Hyderabad has identified illegal constructions going on in FTL/Buffer Zone of Katwa Cheruvu, Mallampet village, Dundigal Mandal. Further reported that (08) villas are coming under Buffer Zone and Municipal Commissioner, Dundigal Municipality has informed that permission for few villas was accorded by the then Panchayat Secretaries, Grampanchayat.

In this regard, it is noticed that, the Municipal Commissioner has not bothered to stop illegal structures taken up in Buffer Zone of Katwa Cheruvu of Mallampet village. The commissioner and staff are supposed to verify the genuinity of permission but failed to do so.


In view of the above, it is hereby directed to take stringent action against the illegal / invalid (260) permissions and illegal constructions in the Buffer Zone / FTL of Katwa Cheruvu and other areas and also directed to take necessary steps to file the criminal cases under appropriate act/rules against the wrong doers and report compliance immediately. Report on the above should reach this office in (7) days.

Yours faithfully,
Sd/-
Collector &
District Magistrate,
Medchal-Malkajgiri District.

Copy to the Additional Collector (Local Bodies), Medchal-Malkajgiri District with a request to pursue the matter and report compliance.

//Attested//
District Revenue Officer,
Medchal-Malkajgiri District.

కలెక్టర్ ఆదేశాలతో వెంచర్ నిర్వాహకురాలుపై క్రిమినల్ కేసు నమోదుకు, కమిషనర్ ఫిర్యాదు..ఫైల్ కాపీ..


DUNDIGAL MUNICIPALITY
MEDCHAL-MALKAJGIRI DISTRICT

To

The Station House Officer,
Dundigal Police Station,
Dundigal,
HYDERABAD – 500 043.

Lr No.170/DM/TPS/2021, Dt. 03-12-2021

Sub: Dundigal Municipality – Town Planning Section – Unauthorizedly constructed around 260 buildings by M/S. Srinivasa Lakshmi Constructions in Survey Nos. 170/3, 170/4, 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District – Request to register a criminal case against M/S. Srinivasa Lakshmi Constructions. – Regarding.

Ref: Letter No. A1/2256/2021, dt. 18-11-2021 of Collector & District Magistrate, Medchal-Malkajgiri District.

◇◇◇

With reference to the subject cited, it is to inform you that as instructed by the District Collector, Medchal-Malkajgiri District vide letter referred to above, you are requested to register a criminal case against M/S. Srinivasa Lakshmi Constructions, for undertaking unauthorized constructions around 260 buildings in Survey Nos. 170/3, 170/4, 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District and obtained the false building permissions by misrepresenting the facts to the erstwhile Grampanchayat, the entries of which are not recorded in the official office registers. The construction of the said buildings have been completed before the inception of the Dundigal Municipality.

Hence it is requested to register a criminal case against M/S. Srinivasa Lakshmi Constructions, represented by: Smt Gurram Vijaya Lakshmi, Mallampet Village.

SUB-INSPECTOR OF POLICE
P.S, DUNDIGAL, CYB

Yours faithfully,
COMMISSIONER
Dundigal Municipality
Municipal Commissioner
Dundigal Municipality

Copy submitted to:

1. The Collector & District Magistrate, Medchal-Malkajgiri District: for kind information.
2. The Commissioner & Director of Municipal Administration, Hyderabad: for kind information.
3. The Director of Town & Country Planning, Hyderabad: for kind information.

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 4:**

మల్లంపేట్ సర్వే నెంబర్ 170 ప్రభుత్వ భూమిలో గత మార్చి నెలలో విల్లాల నిర్మాణాలకు గుంతల తవ్వకాలు జరుపుతుండగా రెవెన్యూ అధికారులు పనులు నిలిపివేశారు.. 2021లోనే కలెక్టర్ ఎస్.హరీష్ పోర్జరీ సంతకాలతో అనుమతులు సృష్టించారని, లక్ష్మి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ యాజమాన్యంపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.. సహకరించిన సంబంధిత అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు.. ఆతర్వాత 2022 అక్టోబర్ 3న హైకోర్టు ఆదేశాలతో శ్రీ లక్ష్మి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌లో 208 విల్లాలపై మున్సిపల్ కమిషనర్ నిషేధిత జాబితాలో పెడుతూ నోటీసులు జారీచేశారు.. ఇదంత 2021-2022లో జరిగింది.. ఆతర్వాత ఎక్కడికక్కడ ముడుపులతో క్లోజ్ చేశారు కాబోలు ఆ ఊసే లేదు.. ఈ ఏడాది గత ఫిబ్రవరి, మార్చి నెలలో జిఎల్‌సి వాసులపై పార్కు స్థలాల ఆక్రమణతో మహిళలపై దాడులు.! గొడవలు..! తమకు న్యాయం చేయాలని, కాలనీ వాసులు నిరాహారదీక్షలు చేశారు.. అదేసమయంలో మల్లంపేట్‌కి చెందిన ఇద్దరు నాయకులు ప్రైవేటు సర్వే నిర్వహచగా అదనంగా 04-7.5 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు.. రెవెన్యూ అధికారులకు కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు సర్వే చేసి కబ్జాకు గురైన సర్కారు భూమిని కాపాడాలని కోరారు.. అయినప్పటికీ నేటికీ సర్వే నిర్వహించక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. రూ.100 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిపై రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శలు మొదలయ్యాయి..

గత మార్చి నెలలో ఇలా తవ్వకాలు..




# ప్రభుత్వ భూమికి.. హెచ్‌ఎండిఏ అనుమతులు

## లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్..! అసలు కొన్నదెంత..? ఆక్రమణలో ఉన్నదెంత..?




నటి తవ్వకాలు జరిపిన అదేచోట తాజాగా ఇలా పిల్లర్‌లు..

- మల్లంపేట్ సర్వే నెంబర్ 170/3, 170/4, 170/5లో అదనంగా 4 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా..?
- గత మార్చి నెలలో పనులు చేస్తుండగా తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన జిఎల్‌సి..
- ప్రభుత్వ భూమికి హెచ్‌ఎండిఏ అనుమతులు జారీపై జాయింట్ సర్వేకు తహశీల్దార్ లేఖ..
- బడా నిర్మాణ సంస్థల కబ్జాలకు రెవెన్యూ,ఇరిగేషన్ మున్సిపల్, హెచ్‌ఎండిఏ సహకారం..
- శాఖల సమన్వయ లోపంతో.. రోజురోజుకు కనుమరుగు అవుతున్న ప్రభుత్వ భూములు..
- కొనుగోలు చేసింది 12.5 ఎకరాలా..?15 ఎకరాలా.? విస్తరించింది మాత్రం 19.00 ఎకరాల పైచిలుకు..?
- జాయింట్ సర్వే కోసం 2024 ఏప్రిల్ 15న దుండిగల్ తహశీల్దార్ హెచ్‌ఎండిఏకి లేఖ..
- సుమారు మూడు నెల్లు కావస్తున్నా..! సర్వే ఊసేలేదు..! మళ్ళీ పనులు షురూ..

-2లో

# నకిలీమందుల తయారీ కేంద్రంపై.. పోలీసులు దాడి..!



- ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ మందులు తయారీ..
- రూ.50 లక్షలు విలువైన నకిలీ మందులు.. మిషనరీలను పోలీసులు స్వాధీనం..
- నిర్వహకులు గోపాల్(42),రామకృష్ణ(40) ఇద్దరు నిందితుల అరెస్ట్ రిమాండ్, పరారీలో మరొకరు..

-3 లో

# గోల్కొండ బోనాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు






హైదరాబాద్ పెన్ పవర్: హైద్రాబాద్‌లో ఆషాఢమాస బోనాల జాతర ప్రత్యేక బస్సులను నడపనున్న టిజిఎస్ ఆర్టీసీ ప్రకటించింది. జులై 7 న (ఆదివారం) జరగనున్న గోల్కొండ బోనాల జాతర కోసం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రధాన ఏరియాల నుంచి గోల్కొండ కోటకు 75 స్పెషల్ సిటీ

-3 లో

# ప్రభుత్వ భూమికి.. హెచ్ఎండిఏ అనుమతులు..


















ప్రైవేటు సర్వేలో 19.10 ఎకరాలు తేలిన వెంచర్ విస్తీర్ణం..




కబ్జాలని సర్వే నెం.170 ధరణీ పోర్టల్ మ్యాప్..


## కొన్నదెంత..? ఉన్నదెంత..?

ప్రభుత్వ భూములు కాపాడటంలో రెవెన్యూ వ్యవస్థ విఫలమైందని స్పష్టమవుతుంది.. వెంచర్ నిర్వాహకులు "కొన్నది ఎంత..? ఆక్రమణలో ఉన్నది ఎంత..?" అనేది స్థానికుల ప్రైవేటు సర్వేలో దిమ్మతిరిగే నిజాలు బయటపడ్డాయి..! ఈ విషయం అధికారులకు తెలిసినా గోప్యంగా ఉంచారా..? లేక సర్వేలో తేల్చే వరకు సంబంధిత రెవెన్యూ అధికారులకైనా తెలుసా..? తెలియదా..? సుమారు రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి 4.1.0 ఎకరాలు అదనంగా ఆక్రమణలో ఉన్నట్టు సర్వే లెక్కలు చెబుతున్నాయి..ప్రైవేటు సర్వే అనంతరం కొత్తగా 7.5 ఎకరాలు కబ్జాలో ఉన్నట్టు తెలుస్తోంది.. తాజాగా జరిగిన కొన్ని రిజిస్ట్రేషన్లు ప్రభుత్వ భూమిలోనే జరిగాయా..? కొనుగోలు చేసిన భూమిలోనా అధికారులే తేల్చాలి..!

## సామాన్యులకో న్యాయం..! బడా నిర్మాణ సంస్థలకో న్యాయమా..?

పేదలు 60 గజాల్లో నిర్మించుకున్న అక్రమ నిర్మాణాన్ని అరగంటలో కూల్చివేసే రెవెన్యూ,మున్సిపల్ అధికారులు..! మల్లంపేట్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ వెంచర్ నిర్వాహకులపై అలాంటి చర్యలు ఎందుకు లేవు..? 2021లో కలెక్టర్ ఎస్.హరీష్ చర్యలకు ఆదేశాలు అబద్ధమా..? వెంచర్ నిర్వాహకూరులపై కేసు నమోదు చేయడం అబద్ధమా..? 2022 అక్టోబర్ 3న మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు 208 విల్లాలు నిషేధిత జాబితాలో పెట్టడం అబద్ధమా..? ప్రభుత్వ భూములు కబ్జాలకు అప్పగించేందుకే అయితే అధికారులు దేనికి..? విఆర్వో, ఆర్ఐల వ్యవస్థను ఇతర శాఖలకు పంపించింది ఇందుకేనా..? సిబ్బంది కొరతతో ప్రజల ఆస్తులు పరులకు కట్టబెట్టడానికా..? అలా చేసిన ప్రభుత్వాలు నామ రూపాలు లేకుండా పోయింది కూడా చూస్తున్నాం.. లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌కి సహకరించడంలో అధికారులే కీలక పాత్ర పోషించారని చర్యలు లేని రెవెన్యూ నిర్లక్ష్యం అందుకు నిదర్శనం..!

- మొదటి పేజీ తరువాయి



| S.NO | SURVEY NO | APPLICANT EXTENT AC.G | F.T.L EXTENT AC.G | BUFER EXTENT AC.G | APPLICANT BALANCE EXTENT AC.G |
|---|---|---|---|---|---|
| 1 | 170/3 | 06.00 | NIL | NIL | 06.00 |
| 2 | 170/6 | 05.06 | NIL | 01.11 | 03.29 |
| 3 | 170/5 | 05.00 | NIL | NIL | 05.00 |
| | TOTAL | 16.06 | | 01.11 | 13.29 |

PROPOSED FOR LAND CONVERTION


08-22-2018
M.SAIMAHANANDAM
SURVEYOR
GANDIMAISAMMA DUNDIGAL TAHSIL



చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా రెవెన్యూ యంత్రాంగం తయారైంది..! ఓవైపు వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతుంటే..! సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.. మరోవైపు "శ్రీ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్" సంస్థకు మున్సిపల్, రెవెన్యూ, హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్నట్లు..! 2021 నవంబర్‌లో అప్పటి కలెక్టర్ ఎస్.హరీష్ ఆదేశాలతో తేటతెల్లం అయింది.. కబ్జాదారులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే పలుకుబడితో అధికారులని బదిలీ చేయవచ్చేమో కానీ..! దాచిపెట్టలేరని, తహశీల్దార్ హెచ్ఎండిఏ కమిషనర్‌కు గత ఏప్రిల్ 15న పంపించిన లేఖతో స్పష్టమైంది.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం– ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం.. అంతే మిగతా పైరవీలు, అధికారులపై పెత్తనం అంతా "సేమ్ టు సేమ్"..! అక్రమార్కులకు సహకరించడం కోసం.. కొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు ఎలాగో ఉండనే ఉన్నారు.. ఇక్కడ హాస్యాస్పద విషయం ఏమిటంటే..! అప్పుడు పదవిలో ఉన్నోళ్ళమాట జిల్లా అధికారులు వినాలని ఆదేశాలు ఉండగా..! ప్రస్తుతం భిన్నంగా తయారైంది.. ఏ పదవి లేకపోయినా..! కొందరు నాయకులు అధికార పార్టీ అన్న అహంతో అధికారులను ఏడాపెడా వాయిస్తున్నట్టు సమాచారం..

## తాజాగా పనులు షురూ..! రాజకీయ ప్రమేయమేనా..?

అధికారుల అండ ఉంటే చార్మినార్‌ను కూడా కబ్జాచేసే రోజులివి..! సర్వే నెం.170 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలకు రాజకీయ ప్రమేయం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు.. మూడు నెలల క్రితం పనులు నిలిపివేసిన అదేచోట.. అధికారులను మేనేజ్ చేస్తూ..! జాయింట్ సర్వేను పెండింగ్‌లో పెట్టి రెండు రోజులుగా పిల్లర్‌లకు పుట్టింగ్‌లు వేస్తున్నారు.. ఇప్పటికైనా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) స్పందించి..! వెంచర్ మొత్తాన్ని సర్వే చేసి "శ్రీలక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్" కొన్నది ఎంత..? ఆక్రమణలో ఉన్నది ఎంతో..? సర్వేలో తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.. పారదర్శకతతో సర్వే నిర్వహించిన ప్రైవేటు సర్వేలో మొత్తం సుమారు 20 ఎకరాలు ఉన్నట్టు ఆరోపిస్తున్నారు.. మరి అధికారుల సర్వే కూడా పారదర్శకతతో ఉండాలని భావిస్తున్నారు.. ప్రస్తుతం హెచ్ఎండిఏ అనుమతులతో జరుగుతున్న పనులు నిలిపివేసి జాయింట్ సర్వే త్వరితగతిన పూర్తిచేసి తదనుగుణంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు..



DUNDIGAL MUNICIPALITY MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimysamma Mandal,
Medchal-Malkajgiri District.

To
The District Collector,
Medchal-Malkajgiri District,
HYDERABAD.

Lr No.170/DM/TPS/MMD/2022, dt. 03-10-2022

Sub: DM – Town Planning Section – Unauthorisedly constructed 208 buildings relating to M/S. Lakshmi Srinivasa Constructions, in Survey Nos. 170/3 and 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District – Request to instruct the Sub-Registrar under section 22 (a) for inclusion of 208 buildings in prohibitory watch register and not to register them as they have constructed with fake building permissions; TPCPDCL for not to provide either temporary and permanent power supply connections and HMWS & SB for not to provide either temporary or permanent water supply connections – Regarding.


Ref: 1. Memo vide Roc No.404188/2021/K2-2, dated 06-01-2022 of CDMA, Hyd.
2. This office Lr No.170/DM/TPS/MMD/2022, dated

<><><>

With reference to the subject cited and in continuation to this office letter referred to 2nd cited, it is to submit that in terms of Memo referred to 1st cited above M/S. Lakshmi Srinivasa Constructions have unauthorisedly constructed 208 buildings in Survey Nos. 170/3 and 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District with fake building permissions, your kind authority is requested to instruct the Sub-Registrar under Section 22 (a) to include the said 208 buildings in the prohibitory watch register and not to register them as they have constructed with fake building permissions; TPCPDCL for not to provide either temporary and permanent power supply connections and HMWS & SB for not to provide either temporary or permanent water supply connections.

Yours faithfully,
COMMISSIONER
Municipal Commissioner
Dundigal Municipality

2022 అక్టోబర్ 3న 208 విల్లాలు నిషేధిత జాబితాలో పెడుతూ కలెక్టర్‌కు లేఖ..



DUNDIGAL MUNICIPALITY MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimysamma Mandal,
Medchal-Malkajgiri District.

REMINDER

To
The Sub-Registrar,
Qutbullapur Sub-Registry,
HYDERABAD – 500 055.

Lr No.208/DM/TPS/MMD/2022, dt. 03-10-2022

Sub: DM – Town Planning Section – Unauthorisedly constructed 208 buildings relating to M/S. Lakshmi Srinivasa Constructions, in Survey Nos. 170/3 and 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District – Request to include the said 208 buildings in the prohibitory watch register under Section 22 (a) and not to register them under Sec 178 (3) of TS Municipalities Act as they have constructed with fake building permissions – Issuance of reminder - Regarding.

Ref: 1. Memo vide Roc No.404188/2021/K2-2, dt. 06-01-2022 of CDMA, Hyd.
2. This office Lr No. 208/DM/TPS/MMD/2022, dated 28-01-2022.

<><><>

With reference to the subject cited and in continuation to this office letter referred to 2nd cited, it is to inform you that M/S. Lakshmi Srinivasa Constructions have unauthorisedly constructed 208 buildings in Survey Nos. 170/3 and 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District with fake building permissions.

In view of the above, as instructed vide memo referred to above, you are requested to include the said 208 buildings in the prohibitory watch register under Section 22 (a) and not to register them under Sec 178 (3) of Telangana State Municipalities Act as they have constructed with fake building permissions and do not make any further registrations over the same till further communication from this office. In case, if already any registrations have been made, the same may be cancelled.

Yours faithfully,
COMMISSIONER
Municipal Commissioner
Dundigal Municipality

రిజిస్ట్రేషన్‌లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్‌కు రిమైండర్..2022..

## మూడు నెలలుగా జాయింట్ సర్వే పెండింగ్..! కావాలనే కాలయాపన..!

మల్లంపేట్ సర్వే నెంబర్ 170 ప్రభుత్వ భూమిలో గత మార్చినెలలో రెండు జేసిబిలతో తవ్వకాలు..! చదును చేస్తున్నారనే ఫిర్యాదులతో రెవెన్యూ అధికారులు పనులు నిలిపివేశారు.. సదరు వ్యక్తులకు హెచ్ఎండిఏ నుండి అనుమతులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు..! హెచ్ఎండిఏ అనుమతులు ఉన్నప్పటికీ..!నాడు తవ్వకాలు జరుపుతున్నది సర్వే నెంబర్ 170 ప్రభుత్వ భూమిలోనే..! అందుకే జాయింట్ సర్వే కోసం..! గత ఏప్రిల్ 15న హెచ్ఎండిఏ కమిషనర్‌కు, దుండిగల్ తహశీల్దార్ లేఖ రాశారు.. మూడు మాసాలు గడిచినా సర్వే ఊసే లేకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది..

# నకిలీమందుల తయారీ కేంద్రంపై.. పోలీసులు దాడి..!

- ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ మందులు తయారీ..
- రూ.50 లక్షలు విలువైన నకిలీ మందులు.. మిషనరీలను పోలీసులు స్వాధీనం..
- నిర్వహాకులు గోపాల్(42),రామక్రిష్ణ(40) ఇద్దరు నిందితుల అరెస్ట్ రిమాండ్, పరారీలో మరొకరు..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 4:** పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిదిలోని దూలపల్లిలో నకిలీమందుల తయారీ కేంద్రంపై ఎస్ఓటి మేడ్చల్, డ్రగ్ కంట్రోల్, పేట్ బాషీరాబాద్ పోలీసుల దాడి చేశారు.. గత ఆరు నెలలగా ప్రముఖ కంపెనీల పేరుతో, హిమాచల్ ప్రదేశ్,జమ్మూ కాశ్మీర్ లలో ఉండే ఫార్మా కంపెనీల పేర్లతో నకిలీ మందులు తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా పోలీసులు గుర్తించారు.. వారి వద్ద నుండి 50లక్షల విలువ చేసే నకిలీ మందులు,మిషనరీని పోలీసులు స్వాధీన పర్చుకున్నారు.. నకిలీ మందుల తయారీ కేంద్రం నిర్వహిస్తున్న గోపాల్(42),రామక్రిష్ణ(40) అనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వీరితో పాటు డిల్లీ స్థావరంగా నకిలీ మందులను దేశవ్యాప్తంగా సప్లై చేస్తున్న నిహల్ అనే ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లుగా తెలిపారు.

ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ కోటి రెడ్డి, డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో కోటి రెడ్డి. మేడ్చల్ డీసీపీ, శ్రీనివాస్ రెడ్డి. డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డెరైక్టర్, హేమలత, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## గోల్కొండ బోనాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు

- మొదటి పేజి తరువాయి

బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు హైద్రాబాద్ జోన్ ఈడీ వేంకటేశ్వర్లు వెల్లడించారు. గోల్కొండ బోనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్పెషల్ బస్సుల ఆపరేట్ చేస్తున్నట్లు ఆర్టీసీ తెలిపింది. సికింద్రాబద్ రైల్వే స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, సీబీఎస్, ఈసీ ఐయల్, కూకటిపల్లి, కేపీహెచ్బి, పఠాన్ చెరువు, రాజేంద్రనగర్, హయత్ నగర్, దిలీషుక్నగర్, మెహదీపట్నం, రాంనగర్, చార్మినార్, ఉప్పల్, ఓల్డ్ బోయినపల్లి, మల్కజిగిరి వంటి ప్రధాన రూట్ లనుండి గోల్కొండకోటకు బస్సులు ఆదివారం బస్సులు నడుస్తాయి.

## మంచిదే కదా..!: చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ కానుండటంపై బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎల్లుండి ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కానుండటంపై తెలంగాణ బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పందించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం మంచిదే అన్నారు. ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కారం కాని ఉమ్మడి సమస్యలు చర్చకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలవుతోందని... కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇంకా ఢిల్లీ యాత్రలు చేయడంతోనే సరిపెడుతున్నారని ఎద్దేవా చేశారు. పాలనాపరమైన అంశాలపై ఆయన పట్టు సాధించలేదన్నారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఇది పాత సంప్రదాయమే అన్నారు. ఆ పార్టీ అధినాయకత్వం అందరి ముందటి కాళ్లకు బంధం వేస్తుందన్నారు. రాష్ట్రంలో పాలన పడకేసిందని విమర్శించారు. హత్యలు, అత్యాచారాలు, అరాచకత్వం పెరిగిందని ధ్వజమెత్తారు.

## కేసీఆర్‌పై ఈటలకు ప్రేమ తగ్గినట్లుగా లేదు...

# అందుకే ఆ మాటలు!: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఇంకా ప్రేమ తగ్గినట్లుగా లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి అమిత్ షా తదితరులను రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కలిశారు. అనంతరం, మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ నేతలు ఫిరాయింపులపై మాట్లాడటం విడ్డూరమన్నారు. 11 రాష్ట్రాల్లో బీజేపీ ఎంతోమందిని చేర్చుకొని అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో చెప్పాలన్నారు.

అసలు కేసీఆర్ పట్ల బీజేపీ నేతలు, ఈటలకు సానుభూతి ఎందుకో చెప్పాలన్నారు. ఈటల ఇప్పటికీ కేసీఆర్‌నే తన నాయకుడిగా అనుకుంటున్నట్లుగా ఉన్నాడని చురక అంటించారు. అయినా ప్రజలకు మేలు చేయడానికి తాము ఏం చేయాలో అదే చేస్తామన్నారు.



### కేంద్రం సానుకూలంగా స్పందించింది

తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని తాము ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసి కోరినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర పెద్దలను కలిశామన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని... ఆ తర్వాత కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు కలిసి పని చేయాలన్నారు. సత్సంబంధాలు కొనసాగాలని... అందుకే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామన్నారు.

వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పని చేయాలనే ఆకాంక్షతో కేంద్రమంత్రులను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

### మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షపదవి బాల్ ఏఐసీసీ పరిధిలో...

మంత్రి వర్గ విస్తరణపై తాను ఎప్పుడూ తేదీని ప్రకటించలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందని చెప్పారు. తన పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఈ నెల 7న ముగియనున్నాయని, అందుకే కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని ఏఐసీసీ పెద్దలను కోరినట్లు చెప్పారు. ఇప్పుడు ఈ అంశం ఏఐసీసీ కోర్టులో ఉందన్నారు.

### టార్చ్ వేసుకొని వెతికినా బీఆర్ఎస్ లేదు

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా లేదని ముఖ్యమంత్రి అన్నారు. టార్చ్ లైట్ వేసి వెతికినా దొరకదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ పుట్టిన 25 ఏళ్లలో ఇంతటి దీనావస్థలో ఎప్పుడూ లేదన్నారు. ఇక బీఆర్ఎస్ గత చరిత్రే... భవిష్యత్తు లేదని జోస్యం చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ప్రజలు పట్టం కట్టారన్నారు. తమ పరిపాలనపై విమర్శలు చేసే ముందు బీజేపీ నాయకులు యూపీ, మహారాష్ట్రను పరిగణనలోకి తీసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# భద్రాచలం వద్ద 5 గ్రామాల్ని వెనక్కివ్వాలని మోదీని కోరాం: భట్టివిక్రమార్క

**తాము చెప్పిన వాటిని కేంద్రం పెద్దలు సావధానంగా విన్నారన్న డిప్యూటీ సీఎం**

**కేంద్రం పెద్దలు సానుకూలంగా స్పందించారని వెల్లడి**

**చంద్రబాబుతో భేటీకి సంబంధించి అజెండాను రూపొందించామన్న భట్టి**



**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాచలం వద్ద ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తెలంగాణలో తిరిగి కలపాలని తాము కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను వారు కలిశారు. తెలంగాణకు సంబంధించి పలు విజ్ఞప్తులు చేశారు. అనంతరం రేవంత్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టివిక్రమార్క... కేంద్రానికి చేసిన విజ్ఞప్తుల జాబితాను వెల్లడించారు. ఏపీలోని ఐదు గ్రామాలను వెనక్కి ఇవ్వాలని మోదీని కోరినట్లు చెప్పారు.ఏపీ, తెలంగాణల మధ్య ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. మేం అడిగిన వాటిని రాతపూర్వకంగా ఇచ్చామని తెలిపారు. తాము చెప్పిన వాటిని వారు సావధానంగా విని... సానుకూలంగా స్పందించారని చెప్పారు. విభజన హామీలను, వివిధ అంశాలను సాధ్యమైనంత త్వరగా అమలు చేసే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కేంద్రం పెద్దలు సానుకూలంగా స్పందించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అమిత్ షాను కలిసినప్పుడు వారి శాఖకు సంబంధించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని కోరామని భట్టివిక్రమార్క తెలిపారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా చేసేందుకు యాంటీ నార్కోటిక్ బ్యూరోకు నిధులు కోరినట్లు చెప్పారు. సైబర్ సెక్యూరిటీ కోసం కేంద్రం సహకారం కోరినట్లు చెప్పారు. అవసరమైన మేర ఐపీఎస్‌లను కేటాయించాలని కోరామన్నారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల వంటి జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా పరిగణించి నిధులు కోరినట్లు చెప్పారు.

**చంద్రబాబుతో భేటీలో...**

ఎల్లుండి చంద్రబాబుతో భేటీ సమయంలో ఏం అడగాలో అది అడుగుతామని మల్లు భట్టివిక్రమార్క అన్నారు. చంద్రబాబుతో సమావేశపు అజెండాలో చాలా అంశాలను పొందుపరిచామన్నారు.

**కేంద్రాన్ని కోరినవి...**

- గోదావరి పరీవాహక ప్రాంతంలోని కోల్ బ్లాక్స్‌ను ఎలాంటి వేలం లేకుండా సింగరేణికి కేటాయించాలి.
- ఐటీఐఆర్ ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు... దీనిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి.
- విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఇవ్వాలి
- సెమీ కండక్టర్ మిషన్ కోసం సహకరించాలి
- రానున్న ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లకు నిధులు మంజూరు, సహకారం
- పెండింగ్‌లో ఉన్న గ్రాంట్స్ ఇవ్వాలి
- జిల్లాకో నవోదయ పాఠశాల, కస్తూర్బా పాఠశాల
- కుసుం స్కీంలో సోలార్ వంటి ప్రాజెక్టులను కోరిన సీఎం, ఉపముఖ్యమంత్రి
- డిఫెన్స్ ల్యాండ్ ఇవ్వాలని విజ్ఞప్తి
- విభజన చట్టంలో పొందుపర్చిన షెడ్యూల్ 9, 10లోని అంశాలను పరిష్కరించాలి. ఈ అంశాలపై కేంద్రం చొరవ తీసుకోవాలి.
- స్టేట్ హైవేలను నేషనల్ హైవేస్‌గా మార్చాలి.
- బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇలాంటివి ఎప్పుడైనా చూశామా? అంటూ కాంగ్రెస్ ట్వీట్

**అద్దాల మేడలు చూపించి అభివృద్ధి అంటే ఇదేనని నమ్మించారంటూ ఫైర్**

**ఒక్కసారి కూడా హొటల్స్ లో అధికారులు తనిఖీలు చేయలేదని విమర్శలు**

**ఏం తింటున్నాం.. ఏం తాగుతున్నామో తెలియలేదంటూ ట్వీట్**

**హైదరాబాద్ పెన్ పవర్:**పదేళ్ల కేసీఆర్ పాలనలో అద్దాల మేడలు, ఆకాశహర్మ్యాలను చూపించి అభివృద్ధి అంటే ఇదేనని చెబితే నమ్మి సంబరపడ్డాం.. కానీ ఏ రోజూ హొటళ్లలో మనం ఏం తింటున్నాం, ఏం తాగుతున్నామనేది చూపించలేదని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. పదేళ్లలో ఏ రోజూ ఏ ఒక్క హొటల్ లోనూ తనిఖీలు చేయించిన పాపాన పోలేదని ట్వీట్ చేసింది. హైదరాబాద్ లో కోటికి పైగా ఉన్న జనాభాలో ఎక్కువ మంది మధ్య తరగతి ప్రజలేనని గుర్తుచేసింది. తెల్లారిలేస్తే ఉరుకులు పరుగులతో జీవనం గడిపే మధ్య తరగతి ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో తిండి కోసం హొటళ్లను ఆశ్రయిస్తారని పేర్కొంది. అయితే, హొటళ్లలో మనం తినే తిండి శుభ్రమైనదేనా? హొటళ్లు, రెస్టారెంట్లు శుచి, శుభ్రత, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయా? అనేది తెలియకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. పదేళ్లు ఒక్క రెస్టారెంట్ మీద కానీ ఒక్క హొటల్, మెడికల్ షాప్ మీద కానీ ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఇన్ స్పెక్షన్ చేయడం చూశామా? అని ప్రశ్నించింది. గడిచిన ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో హొటళ్లలో తనిఖీలు చేస్తే ఎలాంటి దారుణాలు బయటపడ్డాయో మీడియాలో చూశామని, అలాంటి తిండి తినడం వల్ల మన ఆరోగ్య పరిస్థితి ఏమైపోతుందని ఆవేదన వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పాలనలో గడచిన ఆరు నెలల్లో వారానికి సగటున రెండు మూడు వార్తలు ఐ

ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఇన్ స్పెక్షన్ల గురించి వింటున్నామని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇలా దాడులు చేయడం వల్ల అంతా అయిపోతుందని కాదు కానీ కనీసం ప్రభుత్వ వ్యవస్థలు పనిచేస్తున్నాయనే నమ్మకం కలుగుతుందని, హొటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉందని ట్వీట్ లో పేర్కొంది. అంబేద్కర్ చెప్పినట్లు.. "అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. ప్రజలు స్వేచ్ఛగా, హాయిగా, నాణ్యమైన జీవన ప్రమాణాలతో బతికే పరిస్థితి" అని గుర్తుచేసింది. హైదరాబాద్ లో ఉంటున్న ప్రతీ ఒక్కరూ ఆలోచించాలంటూ కాంగ్రెస్ పార్టీ ట్వీట్ లో పేర్కొంది.

# తల తెగి పడినా తన మొండాన్నే కాటేసిన పాము!

**నెట్టింట వీడియో క్లిప్ వైరల్**

**దానికి ఏకంగా 18 మిలియన్ల వ్యూస్**

**ఇదెలా సాధ్యమని అవాక్కవుతున్న నెటిజన్లు**

**దాని వెనకున్న సైన్స్ కోణాన్ని వివరించిన నిపుణులు**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆహారం దొరక్కపోతే కొన్ని పాములు తమ గుడ్లను తామే తింటాయన్న సంగతి తెలిసిందే. కానీ తల తెగి పడినా తన మొండాన్నే పాము కాటేయడం గురించి ఎప్పుడైనా విన్నారా? ఇది నమ్మశక్యంగా లేదనిపిస్తోందా? అయితే నెట్టింట హల్ చల్ చేస్తున్న ఓ వీడియో క్లిప్ లో ఇదే సన్నివేశం కనిపించింది. ఈ వీడియోకు ఏకంగా 18 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. ఆ వీడియోలో కాపర్ హెడ్ రకానికి చెందిన ఓ పాము తల తెగిపడి కనిపించింది. దీంతో దాని మొండెం గిలగిలా కొట్టుకుంటుండగా తల మాత్రం పక్కన చలనం లేకుండా పడి ఉంది. కానీ ఎప్పుడైతే పాము తోక భాగం తలను తాకిందో అప్పుడు వెంటనే పాము తల ఒక్కసారిగా నోరుతెరిచింది. రెప్పపాటులో తోక భాగాన్ని కాటు వేసింది. నోటితో అలా కరిచిపెట్టుకొనే ఉంది. దీన్ని చూసిన నెటిజన్లు అవాక్కయ్యారు. ఇదేం విచిత్ర ప్రవర్తన అని ఆశ్చర్యపోయారు. 'పాము తల దాని శరీరానికి అతుక్కొని లేకపోయినా అది నొప్పిని ఎలా అనుభవిస్తోంది?' అని ఓ యూజర్ ప్రశ్నించాడు. మరో నెటిజన్ ఏమో 'ఇదెలా సాధ్యం?' అని ప్రశ్నించాడు. ఇంకొకరు దీన్ని స్వీయ విధ్వంసంగా అభివర్ణించగా మరొకరు దీన్ని బ్లూటూత్ నొప్పేమో అంటూ చమత్కరించాడు. ఈ విచిత్ర ఘటన వెనక కారణాన్ని అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో ఉన్న స్మిత్ సోనియన్స్ నేషనల్ జూ చీఫ్ జేమ్స్ మర్ఫీ నేషనల్ జియోగ్రఫిక్ కు వివరించారు. 'పాము తన తలను కోల్పోయే సమయానికి అది చనిపోయి ఉంటుంది. దాని శరీరంలోని మౌలిక పనితీరు పూర్తిగా నిలిచిపోతుంది. అయినప్పటికీ పాము శరీరంలో ఇంకా అసంకల్పిత చర్యలు కొనసాగుతాయి. తల తెగినా పాము కాటేయగలదు.. విషాన్ని చొప్పించగలదు' అని మర్ఫీ చెప్పారు. అలాగే ఈ అంశంపై యూనివర్సిటీ ఆఫ్ ఆర్కాన్సస్ కు చెందిన బయోలజీ ప్రొఫెసర్ స్టీవెన్ బీపర్ ఓ వెబ్ సైట్ తో మాట్లాడారు. 'పాములు మరణించినా అసంకల్పిత చర్యలకు అవి పెట్టింది పేరు. పాము చనిపోయిన కొన్ని గంటల వరకు దాని శరీర నరాల్లో అయాన్లు ఉంటాయి. ఆ నరాలను ప్రేరేపిస్తే అందులోని అయాన్ చానళ్లు తెరుచుకొని వాటి గుండా విద్యుత్ ప్రవాహాలను ప్రసంరింపజేస్తాయి. దీంతో పాము తల కాటేయడం లాంటి అసంకల్పిత చర్యలకు దారితీస్తుంది' అని బీపర్ వివరించారు.

# వందేభారత్ ఎక్స్ ప్రెస్ లో నీటి లీకేజీ..

**ఢిల్లీ నుంచి వారణాసి వెళ్లే రైల్లో ఘటన**

**నీటి లీకేజీతో కింద ఉన్న సీట్లు తడిసిన వైనం**

**ప్రయాణికుల మండిపాటు.. స్పందించిన ఉత్తర రైల్వే**

**ఏసీ పైపుల్లో తాత్కాలిక అడ్డంకి వల్లే నీరు లీక్ అయినట్లు వెల్లడి**

**తమ సిబ్బంది వెంటనే దాన్ని సరిచేశారని 'ఎక్స్'లో వివరణ**



**హైదరాబాద్ పెన్ పవర్:**సాధారణంగా రైలు ప్రయాణం అంటే అందరికీ ఆహ్లాదం పంచుతుంది. అందులోనూ వందేభారత్ ఎక్స్ ప్రెస్ లో ప్రయాణమంటే మరింత సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తారు. కానీ తాజాగా ఢిల్లీ, వారణాసి మధ్య నడిచే 22416 నంబర్ వందేభారత్ ఎక్స్ ప్రెస్ లో ఓ మహిళా ప్రయాణికురాలికి చేదు అనుభవం ఎదురైంది. ఆమె కూర్చున్న సీటు పైన రూఫ్ నుంచి నీరు ధారగా కారింది. దీనివల్ల కింద ఉన్న కొన్ని సీట్లు తడిసిపోయాయి. దీన్ని చూసిన తోటి ప్రయాణికులంతా అవాక్కయ్యారు. రైలు రూఫ్ నుంచి నీరు కారుతున్న దృశ్యాన్ని ఆ మహిళా ప్రయాణికురాలు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్ గా మారింది. ఆ వీడియోలో ఆ మహిళ 'మీ కాలేజీలో అందరికీ చెప్పు. ఇక ఎవరూ ప్రయాణించకూడదు' అంటూ మాట్లాడటం వినిపించింది. తాను పోస్ట్ చేసిన వీడియోకు జతగా ఆమె ఓ క్యాప్షన్ ను జత చేశారు. 'వందేభారత్ రైలు దుస్థితి చూడండి. ఈ రైలు ఢిల్లీ%–%వారణాసి మార్గంలో నడుస్తుంది' అని క్యాప్షన్ గా రాసుకొచ్చారు. ఈ నెల 2న ఆమె వీడియోను పోస్ట్ చేయగా 50 వేలకుపైగా వ్యూస్ వచ్చాయి. దీన్ని చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. 'మీరు టికెట్ కు పూర్తి డబ్బులు చెల్లిస్తే రైల్వే శాఖ మీకు ఏసీ సదుపాయంతోపాటు జలపాతం అనుభూతి కూడా కల్పిస్తుంది' అంటూ ఓ యూజర్ సెటైర్ వేశాడు. మరోవైపు ఈ వీడియో వైరల్ కావడంతో ఉత్తర రైల్వే అధికారిక 'ఎక్స్' హ్యాండిల్ స్పందించింది. 'ఏసీ పైపుల్లో తాత్కాలికంగా అడ్డంకి ఏర్పడటంతో స్వల్ప లీకేజీ సంభవించింది. ఈ విషయం తెలిసిన వెంటనే సిబ్బంది దాన్ని సరిచేశారు. అయినా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం' అని ఉత్తర రైల్వే బదులిచ్చింది.

# బంద్ విజయవంతం..



- ఎస్ ఎఫ్ ఐ - పి డి ఎస్ యు, భద్రాచలం డివిజన్ కమిటీ.
- అసమర్ధత ఎన్ టి ఎను రద్దు చేయాలి.
- కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి.
- ప్రధానమంత్రి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి.
- నీట్, నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:**విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరిగే జూలై 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు సంపూర్ణ బంద్ విజయవంతం జరిగింది వారు తెలియజేశారు.. ఈ సందర్భంగా, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్ .భూపేందర్, పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి శివప్రసాద్ విద్యా సంస్థల బంద్ నేపథ్యం గురించి మాట్లాడుతూ.. పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ,ఇటీవల ఎన్ టి ఏ విడుదల చేసిన నెట్, నీట్ ఫలితాలపై అవకతవకలు జరిగాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీ ఏ)ను తక్షణమే రద్దు చేయాలని, నీటు, నెట్ అవకతవకల పై సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నీటి పరీక్ష తిరిగి నిర్వహించాలని, నీట్ పరీక్ష పేపర్ల లీక్ పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని ,కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని. మెడికల్ సీట్ల భర్తీ ప్రవేశాలు రాష్ట్రాలకు వదిలేయాలని నీటి పరీక్ష అవకతవకలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ప్రధానమంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న 7000 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు కోరారు ,

**శ్రీ చైతన్య విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలి:-**

దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు వామ పక్ష , అఖిలపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన సందర్భంలో భద్రాచలం పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు బందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించినప్పటికిని చర్ల రోడ్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యా సంస్థ బంద్ ప్రకటించ కపోవడమే కాకుండా విద్యార్థి సంఘాలు వెళ్లి బంద్ చేయాలని అడిగిన సందర్భంలో అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ విద్యార్థి సంఘ నాయకులపై ఇష్టానుసారంగా మాట్లాడుతూ దౌర్జన్యానికి పాల్పడారని అలాగే శ్రీ చైతన్య విద్యాసంస్థల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. శ్రీ చైతన్య స్కూల్ నందు విచ్చలవిడిగా ఫీజులు దండుకోవడమే కాకుండా విద్యను వ్యాపారం చేస్తూ... పుస్తకాలు, నోట్స్ లు ,టై, బెల్టు , ఇతర స్టేషనరీ అంత మా స్కూల్లోనే కొనాలి అని నిబంధన పెట్టడం జరిగింది విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ అధికారులను కూడా శాసించే స్థాయికి శ్రీ చైతన్య విద్యా సంస్థ యాజమాన్యాలు ఉన్నాయని భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికిని ఇక్కడ ఉన్న చట్టాలను కూడా లెక్కచేయకుండా విద్య వ్యాపారం చేస్తున్నారని వారు తెలియజేశారు తక్షణమే శ్రీ చైతన్య విద్యాసంస్థ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల దశల వారి పోరాటాలు శ్రీ చైతన్య విద్యాసంస్థల పై నిర్వహిస్తామని వారన్నారు. విద్యా సంస్థల బంద్ కు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సంపూర్ణ సహకారం అందించారని వారు తెలియజేశారు. ఈ బందు కు సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలకు విద్యార్థి సంఘ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రవీంద్ర, చందు వర్ధన్,, సురేష్, నాగకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఒక్కటీ గుర్తుపెట్టుకుంటే మంచిది.. ఏపీ ఎన్నికల ఫలితాలపై వంగవీటి రాధా వ్యాఖ్యలు!

**వంగవీటి మోహన రంగా 77వ జయంతి**

**విజయవాడ బందర్ రోడ్డులో ఆయన విగ్రహానికి వంగవీటి రాధా నివాళులు**

**ఈ ఎన్నికలు పదవుల కోసం జరగలేదన్న రాధా**

**ప్రజల కోసం జరిగాయని.. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలే గెలిచారని వ్యాఖ్య**

**హైదరాబాద్ పెన్ పవర్:**తన తండ్రి వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా విజయవాడ బందర్ రోడ్డులో ఆయన విగ్రహానికి వంగవీటి రాధాకృష్ణ నివాళులు అర్పించారు. ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే తన తండ్రి రంగా ఆశయమని తెలిపారు. రంగా ఆశయ సాధనకు అందరం కలిసి పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు పదవుల కోసం జరగలేదన్న వంగవీటి రాధా.. ప్రజల కోసం జరిగాయని పేర్కొన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలే గెలిచారని చెప్పారు. ప్రజలను ప్రభుత్వాలు విస్మరించకూడదన్నారు. ప్రజలను పట్టించుకోకపోతే నాయకులకు ఎలా బుద్ధి చెప్పాలో వారికి బాగా తెలుసన్నారు. దానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. అందరం కష్టపడి పని చేసేది, చేసింది ప్రజల క్షేమం కోసమేనని గుర్తు పెట్టుకుంటే మంచిదని రాధా వ్యాఖ్యానించారు. ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రజల కోసమేనని.. బేర సారాల కోసమో, పదవుల కోసమో జరిగిన ఎన్నికలు కావన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసుపై తొలిసారి స్పందించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

**హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన ప్రభుత్వం**

**బాధితుల్లో రేవంత్, ఉత్తమ్, పొంగులేటి, హైకోర్టు జడ్జి శరత్ ఉన్నట్టు వెల్లడి**

**వివరాలు పరిశీలించాక స్పందిస్తామన్న కేంద్రం**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఇన్నాళ్లూ మీడియాలో వార్తలు రావడం తప్ప ఏనాడూ పెదవి విప్పని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తొలిసారి ఈ విషయంలో స్పందించింది. ఈ కేసులో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నామని, తప్పించుకు తిరుగుతున్న నిందితులు సహా ఒక్కర్ని కూడా వదలబోమని హెచ్చరించింది.

ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలను దెబ్బతీసేలా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, దీని ప్రభావం సమాజంపై తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు విషయంలో ఎలాంటి పక్షపాతం లేకుండా చట్టానికి లోబడి, సీనియర్ పోలీసు అధికారులు సహా నేరంలో బాధ్యులైన ఏ ఒక్కరినీ విడిచిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేశామని, వెలుగులోకి వస్తున్న కొత్త అంశాలపై ఆధారాలు సేకరించేందుకు, తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు ట్రయల్ కోర్టు అనుమతి తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది. కాగా, ఈ కేసు తదుపరి విచారణ ఈ నెల 23న జరగనుంది.కాగా, ఈ కేసులో హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన ప్రభుత్వం.. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హైకోర్టు జడ్జి శరత్ తదితరుల పేర్లు ఉన్నట్టు పేర్కొంది. మరోవైపు, ఇదే కేసుపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందని, వివరాలు పరిశీలించాక స్పందిస్తామని కేంద్రం కూడా అఫిడవిట్ దాఖలు చేసింది.

# 'బాబా రావాలి.. మా ఈ కష్టాన్ని తొలగించాలి': భోలే బాబా బాధితుల డిమాండ్

**మెయిన్ పురి ఆశ్రమంలో బాబా దాక్కున్నారంటూ ఆరోపణలు**

**118 మృతదేహాలకు అటాప్సీ పూర్తయిందని ప్రభుత్వం వెల్లడి**

**తొక్కిసలాట ముమ్మాటికీ కుట్రేనంటున్న భోలే బాబా లాయర్**



హైదరాబాద్ పెన్ పవర్:యూపీలోని హత్రాస్ లో నిర్వహించిన భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగి 121 మంది భక్తులు చనిపోయిన విషయం తెలిసిందే. ఇందులో 118 మృతదేహాలను గుర్తించామని, పోస్ట్ మార్టం చేసి బాధిత కుటుంబాలకు అప్పగించామని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని మరోసారి స్పష్టం చేశారు. అయితే, ఈ ఘటనలో ఆత్మీయులను కోల్పోయిన వారి బాధ వర్ణనాతీతంగా ఉంది. నిన్నటి వరకు భోలే బాబాపై అంతులేని విశ్వాసం చూపిన వారే నేడు ఆయనపై అంతులేని ఆగ్రహం ప్రదర్శిస్తున్నారు. ఈ దారుణం జరిగిన తర్వాత పరారైన భోలే బాబా వెంటనే తమ ముందుకు రావాలని, అయినవాళ్లను కోల్పోయిన తమ ఆవేదనను తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు. బాబాకు నిజంగా శక్తులు ఉంటే, ఆయన వెంటనే వచ్చి తమ బాధను పోగొట్టాలని అంటున్నారు. ఇప్పటికీ తమ వాళ్ల ఆచూకీ తెలియక చాలా కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని తెలిపారు. మార్చురీలో ఐదు మృతదేహాలు ఎవరివనేది గుర్తించలేకపోతున్నామని డాక్టర్లు చెప్పారు. ఆ మృతదేహాలు ఎవరివనేది తేలేంత వరకూ అటాప్సీ చేయబోమని వివరించారు. తొక్కిసలాట జరిగిన తర్వాత నుంచి కనిపించకుండా పోయిన భోలే బాబా నిజానికి మెయిన్ పురి ఆశ్రమంలోనే ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. ఆశ్రమంలోని రహస్య గదిలో బాబా తలదాచుకున్నాడని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఫూల్ రయీ గ్రామంలో నిర్వహించిన సత్సంగ్ తర్వాత బాబా నేరుగా మెయిన్ పురి ఆశ్రమానికి చేరుకున్నాడని, ఆశ్రమంలోకి బాబా ప్రవేశిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయని చెబుతున్నారు. బాబా ఆశ్రమంలోనే ఎక్కడో దాక్కుని ఉంటాడని ఆరోపిస్తున్నారు.

**బాబా లాయర్ ఏమంటున్నారంటే..**

ఫూల్ రయీ గ్రామంలో సత్సంగ్ నిర్వహించేందుకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నామని భోలే బాబా లాయర్ ఏపీ సింగ్ చెబుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నడుచుకున్నామని చెప్పారు. సత్సంగ్ వేదిక వద్ద నుంచి బాబా వెళ్లిపోయిన కొన్ని నిమిషాల తర్వాత ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని వివరించారు. దీని వెనక ముమ్మాటికీ సంఘ విద్రోహుల కుట్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణలో అసలు నిజాలు బయటకు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

80 వేల మందికి మాత్రమే అనుమతి ఉండగా దానికి మూడు రెట్లు అంటే 2.5 లక్షల మంది భక్తులు రావడంపై మీడియా ప్రశ్నించగా.. గత కొన్ని నెలలుగా బాబా సత్సంగ్ నిర్వహించలేదని సింగ్ వివరించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి నుంచి జులై వరకు బాబా ఎలాంటి కార్యక్రమం చేపట్టలేదని తెలిపారు. ఎన్నికల తర్వాత నిర్వహించిన తొలి సత్సంగ్ కావడంతో తాము ఊహించినదానికన్నా జనం ఎక్కువగా వచ్చారని చెప్పారు. సభావేదిక ఏర్పాటు చేసిన ప్రాంగణంలో ఒకటే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లు ఉన్నాయన్న ఆరోపణలను సింగ్ కొట్టిపారేశారు. భక్తుల రాకపోకల కోసం చాలా గేట్లు ఏర్పాటు చేశామని వివరించారు. తొక్కిసలాటకు సంబంధించిన ఫొటోలు కానీ వీడియోలు కానీ ఎవరి దగ్గరైనా ఉంటే అధికారులకు అందజేసి విచారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బిజెపి విధానాలే ప్రభుత్వ విద్యారంగ సంక్షోభానికి కారణం.




హైదరాబాద్ పెన్ పవర్: దేశవ్యాప్తంగా మెడికల్ సీట్ల భర్తీ కోసం ఎన్టీఏ నిర్వహించే నీట్-2024 పరీక్షల్లో జరిగిన అవకతవకలు నిరసిస్తూ, తగు పద్ధతిలో పరీక్షలు నిర్వహించలేని ఎన్టీఏ ను రద్దు చేయాలని, లీకేజీ పై సుప్రీం కోర్టు జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, నీట్ కౌన్సిలింగ్ ఆపాలని, మెడికల్ సీట్ల భర్తీ అధికారాలు రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలేయాలని, పిహెచ్ డీ అడ్మిషన్లకు నెట్ స్కోర్ కంపల్సరీ నిబంధన ఎత్తివేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా బంద్ విజయవంతమైంది. బంద్ లో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యూ, ఎన్ఎస్యూఐ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ సంఘాలు పాల్గొన్నాయి. బంద్ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూసివేయించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫాహీం, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాకంగి హరికృష్ణ మాట్లాడుతూ కేంద్రీకృత విద్యా విధానాన్ని ప్రోత్సహించే నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, అనేక రకాల అధికారాలు చేజిక్కించుకొని, రాష్ట్రాల హక్కులను ఖూనీ చేస్తూ విద్యపై నియంత్రణ కోసం యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. విద్యారంగంలో వ్యాపారీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణ లను ప్రోత్సహించేలా నూతన జాతీయ విద్యావిధానం ఉందన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని, ఐఐటీ, ఐఐఎమ్, ఐఐఎస్ సీ లలో వంటి విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో 23 మండలాల్లో బంద్ విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా కమిటీ సభ్యులు వాడే సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ అరెస్టులు ఖండించండి, పోలీసుల బెదిరింపులు సరికాదు.**

దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

బయ్యా అభిమన్యు, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యశ్వంత్, ప్రవీణ్, పిడిఎస్ యూ జిల్లా నాయకులు వంశీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులను, యువజన సంఘాల నాయకులను అక్రమంగా ఉదయం 4 గంటలకే అరెస్టు చేయడాన్ని ఖండించారు, పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించి అరెస్టులు చేసి రోజంతా మానసికంగా ఇబ్బందులు పెట్టారన్నారు. కిన్నెరసాని పోలీస్ స్టేషన్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ ను పోలీసులు భయ భ్రాంతులకు గురి చేసారనీ, మధ్యాహ్నం 3 గంటల వరకు కనీసం అన్నం కూడా పెట్టలేదనీ, పలుచోట్ల మానసికంగా కేసులు పెడతామని బెదిరించారని అన్నారు, తప్పుడు కేసులు బనాయించారనీ అన్నారు. రేపు జిల్లా వ్యాప్తంగా అక్రమ అరెస్టులు, కేసులు నిరసిస్తూ నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు.

# పదవి లేకపోయినా ప్రజాక్షేత్రంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

- షాద్ నగర్ నియోజకవర్గం మరియు కేశంపేట్ మండల ప్రజలకు ధన్యవాదములు
- కేశంపేట జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్::నేను జడ్పిటిసి గా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రముఖ సీనియర్ న్యాయవాది, తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమకారులు తాండ్ర వీరేందర్ రెడ్డి గారి కోడలిగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అను నాకు జడ్పిటిసిగా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ అంజయ్య యాదవ్ గారికి, కేశంపేట్ మండల ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరు పేరున నా వందనాలు, కృతజ్ఞతలు.
కాంగ్రెస్ పార్టీలోకి నన్ను ఆహ్వానించి, స్వాగతించి, ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా వందనాలు, కృతజ్ఞతలు.
రాజకీయంగా ఒక ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఉన్న నాకు మేమున్నామని ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన మాజీ ఎమ్మెల్యే సి ప్రతాప్ రెడ్డి గారికి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి గారికి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి గారికి, ఫరూక్నగర్ జెడ్పిటిసి వెంకట్ రామ్ రెడ్డి గారికి నా వందనాలు, కృతజ్ఞతలు.
నేను జెడ్పిటిసిగా, మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గా సేవలందించిన ఈ కాలంలో నన్ను ప్రోత్సహించి, సహకరించిన రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి అనిత హరినాథ్ రెడ్డి గారికి, తోటి జడ్పిటిసిలకు, ఎంపీపీలకు, సర్పంచులకు, ఎంపీటీసీలకు, డిప్యూటీ సర్పంచులకు, ప్రభుత్వ గ్రామ, మండల మరియు జిల్లా స్థాయి, మండల పరిషత్, జిల్లా పరిషత్, మహిళా సంఘాల, మహిళా శిశు సంక్షేమ శాఖ, అంగన్వాడి, అధికారులు మరియు సిబ్బందికి నా కృతజ్ఞతలు, వందనాలు.
జెడ్పిటిసిగా నన్ను, నేను చేసిన కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన విలేకరులకు, సోషల్ మీడియా ప్రతినిధులకు నా ప్రత్యేకమైన వందనాలు కృతజ్ఞతలు.
మా ఈ ప్రయాణం సజావుగా సాగడానికి సహకరించిన మా రథసారథి, ఆత్మీయుడు శ్రీకాంత్ కి కృతజ్ఞతలు.

# చంద్రబాబుతో సమావేశమవుతున్నట్లు అమిత్ షాతో చెప్పాను: రేవంత్ రెడ్డి

**కూర్చొని పరిష్కరించుకుంటే... సహకారం ఉంటుందని అమిత్ షా హామీ ఇచ్చారని వెల్లడి**

**కూర్చొని చర్చించిన తర్వాత సీఎంల స్థాయిలో పరిష్కారమవుతాయా? లేదా? తెలుస్తాయని వ్యాఖ్య**

**ఇంకా సమస్య ఉంటే కేంద్రం... ఆ తర్వాత చట్టం వున్నాయని వెల్లడి**



హైదరాబాద్ పెన్ పవర్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ నెల 6న సమావేశ మవుతున్నట్లు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు చెప్పానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీ, అమిత్ షాతో భేటీ అనంతరం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆరో తేదీన మంచి వాతావరణంలో ఇరువురు ముఖ్యమంత్రులం చర్చించుకుంటు న్నామని అమిత్ షా దృష్టికి తీసుకువెళ్లామన్నారు. 'మీరు సమస్యలు పరిష్కరించుకుంటామంటే మా సహకారం ఉంటుంది' అని అమిత్ షా తమకు హామీ ఇచ్చారని సీఎం తెలిపారు. నీటి పంపకాలు సహా ఎన్నో అంశాలు ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ముఖ్యమంత్రులు కూర్చొని చర్చించిన తర్వాత కదా సీఎంల స్థాయిలో పరిష్కారమవుతాయా? లేదా? అని తెలిసేది అన్నారు. ఇరువురు సీఎంలు కూర్చున్న తర్వాత కూడా ఏ విషయంలోనైనా భిన్నాభిప్రాయాలు ఉంటే కేంద్రం సహకరిస్తుందన్నారు. ఇంకా సమస్య ఉంటే చట్టం ఉందన్నారు.

# అదే జరిగితే..12 ఏళ్లలో అందరం చనిపోతాం!



హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచం అంతం అయిపోతుందంటూ మళ్లీ మొదలెట్టారు..! అని తేలిగ్గా తీసిపారేయకండి.
జరుగుతున్న పరిణామాలు, నాసా హెచ్చరికలు చూస్తుంటే పోయే కాలం దగ్గరకు వచ్చినట్లు కనిపిస్తోంది. అందుకు కారణాలూ లేకపోలేదు. అంతరిక్షంలో గమ్యం లేకుండా తిరుగుతోన్న ఓ గ్రహశకలం భూమి వైపు వేగంగా దూసుకొస్తోందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అది ఢీకొంటే భూ వినాశనం తప్పదని హెచ్చరిస్తున్నారు. ఓ భారీ గ్రహశకలం భూమిని ఢీకొట్టేందుకు 72 శాతం అవకాశాలు ఉన్నట్లు అమెరికా అంతరిక్ష సంస్థ నాసా తమ తాజా నివేదికలో వెల్లడించింది. జూన్ 20న ఈ ఊహాజనిత సారాంశాన్ని విడుదల చేసింది. సమీప భవిష్యత్తులో అలాంటి గ్రహశకలం ఏదీ గుర్తించబడనప్పటికీ, రాబోవు 12 ఏళ్లలో ప్రమాదం జరగొచ్చని భావిస్తున్నారు.
ఏప్రిల్‌లో నాసా ఐదవ ప్లానెటరీ డిఫెన్స్ ఇంటరాజెన్సీ టాబ్లెట్‌టాప్ ప్రాక్టీస్ సెషన్ నిర్వహించింది. ఈ పరిశీలనల్లో నాసా ఉద్యోగులు సహా మొత్తం 100 మందికిపైగా పాల్గొన్నారు. ఆ పరిశీలనల్లో ఒక ప్రత్యేకమైన వాతావరణాన్ని సృష్టించి.. విశ్వాన్ని శోధించారు. అప్పుడు గతంలో మునుపెన్నడూ గుర్తించని ఒక గ్రహ శకలాన్ని గుర్తించారు.
ప్రాథమిక అంచనా ప్రకారం.. ఈ గ్రహశకలం ఏప్రిల్ 13, 2029న ఒకసారి.. 2036లో మరోసారి భూమిని దాటి వెళ్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. అంటే, ఈ కాలంలోపు గ్రహశకలం.. భూమిని ఢీకొనే అవకాశాలు ఉన్నాయట. అయితే, గ్రహశకలం పరిమాణం ఎంతనేది స్పష్టంగా గుర్తించలేకపోయారు. 370 మీటర్ల వ్యాసం కలిగివుండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. చూడాలి మరి..! ఈసారైనా నాసా అంచనా అయినా నిజమవుతుందో.. లేదా మరోసారి భూమి అంతం కాబోతుంది అని వార్త రాయవలసి వస్తుందో..